
జిల్లా కేంద్రంలోని సంతబజార్‌లో..


పెంట్లవెల్లి మండలం ఎంగంపల్లి తండాలో


అచ్చంపేటలో పూజలు చేస్తున్న భక్తులు


కల్వకుర్తిలోని పంజుగులలో భజన చేస్తున్న భక్తులు

విఘ్నేశ్వరా.. ఆశీర్వదించు


కల్వకుర్తిలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శ్రుతి

జిల్లా వ్యాప్తంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గురువారం వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. కొల్లాపూర్ పట్టణంలోని పలు వినాయక మండపాల్లో సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించారు. మహిళలు బొడ్డెమ్మ, బతుకమ్మ ఆడారు. యువకులు కోలాటం ఆడుతూ అలరించారు. పలు గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అచ్చంపేటలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బిక్కుమాండ్ల వెంకటేష్ భక్తులకు అన్నదానం చేశారు. కొల్లాపూర్ పట్టణంలోని పలు వినాయక మండపాల్లో సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించారు.

– సాక్షి, నెట్‌వర్క్


కొల్లాపూర్‌లో సామూహిక వ్రతాలు

క్లుప్తంగా

ఈ కేవైసీ తప్పనిసరి

వెల్దండ: ఆహార భద్రత కార్డులో ఉన్న కుటుంబసభ్యులందరూ ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని రేషన్‌డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు జంగయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చౌక ధరల దుకాణాలలో ఈ పాస్ యంత్రం ద్వారా ఈ ఈ కేవైసీ పునరుద్ధరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేవైసీ చేసుకున్న సభ్యులకు మాత్రమే రేషన్ కోటా అందుతుందన్నారు. మండలంలోని 37 రేషన్‌షాపులల్లో లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల రాస్తారోకో

పెంట్లవెల్లి: పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని పాతబస్టాండ్ ఎదురుగా ఉన్న రోడ్డుపై ఎమ్మార్పీఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వద్దేమాన్ రాములు, పరశురాములు, ఏదుల రాములు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే అభివృద్ధి



తాడూరు: అందరి సహకారంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎంపీడీఓ గంగామోహన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులు, గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పల్లెప్రగతి కార్యక్రమంలో భాగంగా అసంపూర్తిగా నిలిచిన పనులను పూర్తి చేసేందుకు వార్డు సభ్యులు, గ్రామస్తులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదమ్మ, ఉపసర్పంచ్ బుచ్చయ్య, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

లో ఓల్టేజీ సమస్య పరిష్కరించండి



చారకొండ: మండలంలోని జూపల్లిలో లోఓల్టేజీ సమస్య తీవ్రంగా వెంటనే పరిష్కరించాలని గాంధీజీ యువజన సంఘం నాయకులు గురువారం నాగర్‌కర్నూల్‌లో ఎస్‌ఈ లీలావతికి విన్నవించారు. ఈమేరకు కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చొరవతో మంజూరైన 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్, 10 స్తంభాలకు సంబంధించిన లెటర్‌ను అందించారు. ఎస్‌ఈ స్పందిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పరంజ్యోతి, బొజ్జయ్య, జగపతి, మహేష్, శ్రీను, తదితరులు ఉన్నారు.

నాటక ప్రదర్శనలో డిగ్రీ విద్యార్థుల ప్రతిభ

కొల్లాపూర్: జిల్లా కేంద్రంలో కళాశాల విద్యార్థులకు ఓటరు నమోదుపై అవగాహన కోసం నాటక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ ప్రదర్శనలో పట్టణానికి చెందిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో నిలించారు. ఈ మేరకు రూ.10 వేల నగదును అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్ అందజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కురుమయ్యలు అభినందించారు.

జోనల్ ఇన్‌చార్జ్‌ల పాత్ర కీలకం

కొల్లాపూర్: పార్టీ బలోపేతంలో జోనల్ ఇన్‌చార్జ్‌ల పాత్ర కీలకమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ జోనల్ ఇన్‌చార్జ్‌ల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా అందరూ పని చేయాలని సూచించారు. సమావేశంలో నాయకులు కేతూరి బుడ్డన్న, శేఖర్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, కడ్తాల కృష్ణ, సాయికృష్ణగౌడ్, కాశీపురం మహేష్ తదితరులున్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

ఉప్పునుంతల: మండలంలోని పూర్యానాయక్ తండాకు చెందిన కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు, 15 మంది యువకులు గురువారం అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కాండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు సేవ్యానాయక్ పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో గురువారం మాడ్గుల మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో చేరారు. కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సత్తయ్య, శంకర్‌నాయక్, లాలయ్యగౌడ్, యాదయ్య, మహేష్, రమేష్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, మార్కెట చైర్మన్ విజయ్‌గౌడ్, ఎంపీపీ మనోహర్, వైస్ ఎంపీపీ గోవర్ధన్ తదితరుల పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రభుత్వం పెద్దపీట


అచ్చంపేటలో విద్యార్థులను పరిచయం చేసుకుంటున్న ప్రభుత్వ విప్ బాలరాజు

అచ్చంపేట రూరల్: క్రీడాకారులకు ప్రభుత్వ పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు అన్నారు. గురువారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పట్టణంలో ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని అధునాతనంగా నిర్మిస్తామన్నారు. ఇప్పటికే నిధులు మంజూరయ్యావని వెల్లడించారు. మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, వైస్ చైర్‌పర్సన్ శైలజారెడ్డి, జీబీఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్ పర్సన్ గువ్వల అమల, పీడీ, పీఈటీ, తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్: పట్టణంలోని మినీ స్టేడియంలో పాఠశాల విద్యార్థులకు అండర్–14, అండర్–17 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి, కోడేరు మండలాలకు చెందిన 500 వందల మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. అంతకుముందు స్కూల్ కాంప్లెక్స్ నోడల్ అధికారిణి శోభారాణి విద్యార్థులను పరిచయం చేసుకొని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఉపాధ్యాయులు రాంచందర్‌రావు, శ్రీకాంత్, అర్జున్‌గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు రంగినేని శ్రీధర్, రామన్‌గౌడ్, రాధాకృష్ణ, జయకుమార్ తదితరులు పర్యవేక్షించారు.

రూ.5 లక్షల చెక్కు అందజేత

ఊర్కొండ: మండలంలోని రాచాలపల్లికి చెందిన నరేష్‌కుమార్ గౌడ్ ఏప్రిల్‌లో అనారోగ్యంతో మృతి చెందాడు. కొన్నేళ్ల నుంచి 102 అంబులెన్స్‌లో విధులు నిర్వర్తిస్తున్నాడు. హైదరాబాద్ ఎమర్జెన్సీ రెస్పాండ్ ఫౌండేషన్ 102 సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎండీ ఖలీద్ ఆదేశానుసారం గురువారం ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ ప్రోగ్రాం మేనేజర్ రవి, జిల్లా ఎగ్జిక్యూటివ్ లక్ష్మణ్, ఫ్లీట్ కో ఆర్డినేటర్ ఉదయ్ కుమార్ రూ.5లక్షల బీమా చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో 108 పైలెట్లు కురుమూర్తి, జహంగీర్, ఖాజామైనుద్దీన్, టెక్నీషియన్లు, వరప్రసాద్, మహేష్, రమేష్ 102 సిబ్బంది, ఖలీల్, మధు, కలం, సంజయ్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.20 వేల ఆర్థికసాయం..

కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాలకు చెందిన విద్యార్థులు నితీష్‌గౌడ్, జోగిలు ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. సమాచారం తెలుసుకున్న ఉప్పల ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తనయుడు డాక్టర్ అఖిల్ ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున రూ.20 వేలు అందజేశారు.

మన్ననూర్: పదర మండలం వంకేశ్వరం గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ రాజగిరి అయ్యప్ప గత నెలలో రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న తోటి ఫొటోగ్రాఫర్లు గురువారం గ్రామానికి వెళ్లి మిత్రుడికి రూ.21 వేలు ఆర్థికసాయం అందజేశారు. నారాయణగౌడ్, గోలిశేఖర్, ధోని, కృష్ణ, రాఘవేంధర్, శ్రీను, బాలాజీ ఉన్నారు.

వంట కార్మికుల నిరసన

నాగర్‌కర్నూల్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట కార్మికులు చేపట్టిన నిరవధిక దీక్ష గురువారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ఆవరణలో కొనసాగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్, నాయకులు సురేష్ మాట్లాడుతూ 2022వ సంవత్సరంలో అసెంబ్లీలో వంట కార్మికులకు రూ.3 వేలు పెంచుతునట్లు ప్రకటించినా ఇప్పటికీ అమలు కావడం లేదని వాపోయారు. శ్రీనివాసులు, పార్వతమ్మ, గౌసియా, సత్యమ్మ పాల్గొన్నారు.

తాడూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వంట కార్మికులు గురువారం ఎంపీడీఓఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఏడాదికి రెండు జతల కాటన్ యూనిఫాం దుస్తులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వంట కార్మికులు లక్ష్మి, వెంకటమ్మ, కృష్ణవేణి, మంగమ్మ, శశికళ, అరుణ పాల్గొన్నారు.


నాగర్‌కర్నూల్‌లో మద్దతు తెలుపుతున్న నాయకులు

పంచాయతీ భవన నిర్మాణానికి స్థల పరిశీలన


గ్రామస్తులతో మట్లాడుతున్న ఎంపీడీఓ జయసుధ

చారకొండ: మండలంలోని జేపల్లి, ఎర్రవల్లి గ్రామాల్లో నూతనంగా పంచాయతీ కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు గురువారం ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీడీఓ జయసుధ స్థలాలను పరిశీలించారు. అనువైన స్థలాన్ని ఎంపిక చేసి చదును చేశారు. అదేవిధంగా జేపల్లి, ఎర్రవల్లి, గోకారం గ్రామాల్లో నర్సరీలను సందర్శించారు. సర్పంచ్ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ అరవింద్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు ఉన్నారు.

భూమిపూజ..

పెంట్లవెల్లి: మండలంలోని తడకలవారితండా గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి సర్పంచ్ పార్వతమ్మ భూపతిరావు భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సింగిల్‌విండో చైర్మన్ విజయరామారావు, జిల్లా కోఆప్షన్ మతీన్, భూపతి, రామకృష్ణ, భాస్కర్‌లు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల భిక్షాటన


తెలకపల్లిలో భిక్షాటన చేస్తున్న పంచాయతీ కార్మికులు

తెలకపల్లి: మండలంలోని పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం భిక్షాటన చేస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికుల సంఘం జిల్లా నాయకుడు తుమ్మ మహేష్ మాట్లాడుతూ గతంలో 34 రోజులు సమ్మె చేస్తే అప్పట్లో పంచాయతీ శాఖ మంత్రి ఎర్రవల్లి దయాకర్‌రావు ఇచ్చిన హామీ మేరకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనపక్షంలో వచ్చేనెల అక్టోబర్ 1వ తేదీ నుంచి సమ్మె చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రామకృష్ణ, వీరస్వామి, బాలయ్య, మహేష్, లక్ష్మయ్య, వెంకటయ్య, మైసమ్మ, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి..

కల్వకుర్తిరూరల్: గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమ్మె సందర్భంగా మంత్రి దయాకర్‌రావు ఇచ్చిన హామీలు అమలు అయ్యేలా చూడాలని గురువారం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎంపీడీఓ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. మహేష్, అర్జున్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పాడె మోసిన ఎంపీ రాములు

కల్వకుర్తి రూరల్: మండలంలోని గుండూరు గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు ఒకే గ్రామానికి చెందిన చిన్ననాటి స్నేహితులు. ఇదిలా ఉండగా ఎంపీ స్నేహితుడు రిటైర్డ్ టీచర్ శ్రీనివాస్‌రెడ్డి గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఎంపీ రాములు ఢిల్లీ నుంచి స్వంత గ్రామం గుండూరు వచ్చి స్నేహితుడి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియలో పాల్గొని పాడె మోశారు. ఆయన వెంట సర్పంచ్ కిష్టారెడ్డి, గ్రామస్తులు, బంధువులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

లింగాల: పరిసరాలను పరిశుభ్రతతో ఆరోగ్యం కలుగుతుందని వైద్యాధికారి ప్రశాంత్, సబ్ యూనిట్ మలేరియా అధికారి అశోక్‌ప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని చెన్నంపల్లి, ఎర్రపెంట గ్రామాలను సీహెచ్‌సీ వైద్య సిబ్బందితో పాటు మలేరియా వైద్య బృందం సందర్శించారు. మలేరియా, డెంగీ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. పలు ప్రదేశాలలో దోమల నివారణ మందులను పిచికారి చేశారు.

పౌష్టికాహారం పంపిణీ

లింగాల: మండలంలోని శ్రీరంగాపూర్, ఎర్రపెంటలో పౌష్టికాహారం, గుడ్లను గురువారం గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు సీడీపీఓ లక్ష్మి అందజేశారు. ప్రస్తుతం అంగన్‌వాడీ టీచర్లు నిరవధిక సమ్మెలో ఉన్నందున ఆయా గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు వేసిన తాళాలను తొలగించి పౌష్టికాహాన్ని పంపిణీ చేశారు. కొన్ని గ్రామాల్లో వీఓఏల ద్వారా సరకులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అక్కమ్మ, సూపర్‌వైజర్ గిరిజ పాల్గొన్నారు.

మంగనూర్‌లో హోమియో వైద్య శిబిరం

బిజినేపల్లి: మండలంలోని మంగనూర్‌లో గురువారం హోమియో వైద్యశిబిరం నిర్వహించారు. లట్టుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీకాంత్ 112 మందికి వైద్య పరీక్షలు చేశారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి వి.మేఘనారెడ్డి, ఎంపీటీసీ తిరుపతయ్య, హెచ్‌ఎం నాగేశ్వర్‌రెడ్డి, సిబ్బంది దివ్య, కిష్టమ్మ, యాదగిరి, పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల వినూత్న నిరసన



తాడూరు: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్లు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం మండల కేంద్రంలో కొనసాగింది. కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ మండల అధ్యక్షురాలు సుచిత్ర మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉద్యోగులు సుజాత, అలివేల, విజయ, భారతి, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ విడుదల చేయాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్కాలర్‌షిప్‌ల విడుదలలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి సరికాదన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్, సురేష్, శివశంకర్, కరుణాకర్ పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బుద్ధిచెప్తాం



కల్వకుర్తిరూరల్: ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన పార్టీలకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్తామని మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు రావుల శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీ రచ్చబండ వద్ద పట్టణానికి చెందిన రవిని ఆ సంఘం మండల ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేసి నియామక పత్రం అందజేశారు. సంఘం బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు నరేందర్, బాలరాజు, నాగరాజు, మైబూ తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్‌కు తప్పని లోన్ రికవరీ ఏజెంట్ల వేధింపులు

అచ్చంపేట రూరల్: ప్రజా ప్రతినిధులకు సైతం లోన్ రికవరీ ఏజెంట్ల వేధింపులు తప్పడం లేదు. రెండు రోజుల నుంచి ఐడీఎఫ్‌ఎల్ ప్రైవేట్ బ్యాంక్ లోన్ రికవరీ ఏజెంట్లమంటూ పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్‌కు రెండు సెల్ నంబర్ల నుంచి ఫోన్లు చేస్తున్నారు. ఈ విషయాన్ని స్థానిక విలేకరులతో చైర్మన్ వివరించారు. మీ ప్రాంతంలో ఓ యువకుడు బ్యాంకు నుంచి లోను తీసుకున్నాడని, మీ సెల్ నెంబర్ ఆల్టర్‌నేట్ నెంబర్‌గా ఇచ్చాడని చెప్తూ ఏజెంట్లు పదేపదే ఫోన్ చేస్తూ ఇబ్బందులకు గురిచేశారని చైర్మన్ పేర్కొన్నాడు. ఇదిలా ఉండగా మరికొందరు మహిళలకు కాల్ చేస్తూ లోన్ అమౌంట్ కట్టాలని, బూతు పురాణంతో వేధిస్తున్నారని మహిళలు వాపోయారు. ఈ విషయమై అచ్చంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని వారు పేర్కొన్నారు.

సెల్ఫీ విత్ గణేశ్




నాగర్‌కర్నూల్ కేసరి సముద్రం చెరువులో చిన్న గణపయ్య నిమజ్జనం సందర్భంగా పిల్లలతో కలిసి సెల్ఫీ తీసుకుంటున్న తల్లిదండ్రులు

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వసతి గృహం వద్ద ఏర్పాటు చేసిన పర్యావరణ హితమైన మట్టి గణపయ్య వద్ద విద్యార్థులు పూజలు చేసి, సెల్ఫీలు దిగారు. అంతకు ముందు ప్రత్యేక పూజలు చేశారు. జై బోలో గణేశ్ మహరాజ్‌కీ జై అంటూ నినదించారు.

– కందనూలు


నాగర్‌కర్నూల్‌లో వినాయకుడితో సెల్ఫీ తీసుకుంటున్న మహిళలు


అచ్చంపేట పట్టణంలోని మధురానగర్ కాలనీలో రోడ్డ నెంబర్.1లో ఏర్పాటు చేసిన వినాయకుడితో..

మీరు పర్యావరణ పరిరక్షణలో భాగమై మట్టి గణేశుడి విగ్రహాన్ని ప్రతిష్టించారా.. జిల్లాలోని అపార్ట్‌మెంట్, కమ్యూనిటీ లేదా ఇళ్లలో ప్రత్యేక ఆకృతుల్లో ఏర్పాటు చేశారా. అయితే మీ విగ్రహ ప్రత్యేకతలను 'సాక్షి'తో పంచుకోండి. మట్టి, ప్రత్యేక ఆకృతుల విగ్రహాలతో సెల్ఫీ తీసి వాట్సాప్ చేయండి. మీ పేరు, చిరునామాను స్పష్టంగా పంపించండి. ఎంపిక చేసిన ఫొటోలను ప్రచురిస్తాం.

వాట్సాప్ చేయాల్సిన నంబర్ **82473 73051**

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి


చారకొండలో నివాళులర్పిస్తున్న నాయకులు

చారకొండ: తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ శ్రీనివాసులు కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. స్వాతంత్ర్య, తెలంగాణ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారని గుర్తు చేశారు. రాష్ట్ర చేనేత సహకార రంగానికి చేసిన సేవలు మరువలేమన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గుర్వయ్యగౌడ్, సర్పంచ్ నరేష్ నాయక్, డాక్టర్ సత్యం, జగన్, శ్రీను, వెంకటయ్య, అంజనేయులు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

రావేఫ్ విద్యార్థుల శ్రమదానం


శుభ్రం చేస్తున్న రావేఫ్ విద్యార్థులు, పంచాయతీ కార్మికులు

తాడూరు: మండల కేంద్రంలో ఈ సేవ స్వచ్ఛత పక్షోత్సవాల సందర్భంగా రావేఫ్ విద్యార్థులు గురువారం శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల వెనుక ఉన్న మైదానంలో పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం పారిశుధ్యం, నిర్వహణ పలు అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్, విద్యార్థులు అకుల, హశ్విత, హశ్రీయ, అర్షిన్, మానస, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

అల్లోజి కుటుంబానికి నాగం పరామర్శ

నాగర్‌కర్నూల్‌రూరల్: మండలంలోని కుమ్మెరలో పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ పనుల నిమిత్తం భూమిని కోల్పోయి పరిహారం రాక వారం రోజుల కిందట ఆత్మహత్య చేసుకున్న రైతు అల్లోజి కుటుంబాన్ని గురువారం మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి పరామర్శించారు. సరైన పరిహారం అందించేవరకు రైతులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం అల్లోజి ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో బీసీసీ జిల్లా కార్యదర్శి అర్జునరవి, డీపీసీపీ సభ్యుడు బాలగౌడ్, తాడూరు మండల అధ్యక్షుడు తోలు లక్ష్మయ్య, తిమ్మాజిపేట పాండు, బిజినేపల్లి మండల అధ్యక్షుడు మిద్దె రాములు, మద్దెల చంటి, టౌన్ నాయకులు భీముడు, శంకర్, హైమద్, మౌలాలి, కాశినాథ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

తెలకపల్లి: మండలంలోని వట్టిపల్లితండా, గౌరారం తదితర గ్రామాల్లో గురువారం పల్లెపల్లెకు బీజేపీ ఇంటింటి దిలీపన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకుడు దిలీపాచారి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. బీజేపీతోనే దేశ భద్రత సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి తగిన బుద్ధిచెప్పాలని కోరారు. మండల అధ్యక్షుడు నరేంద్రాచారి, భూషయ్య, నారాయణచారి, సుధాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, శివారెడ్డి, శ్రీశైలం, కృష్ణయ్య, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.